క్లుప్తంగా

ఇన్సూరెన్సు చెక్కు అందజేత

బాన్సువాడ రూరల్: మండలంలోని రాంపూర్ తండాలో ఇటీవల మృతిచెందిన జనసేన పార్టీ నాయకులు కేతావత్ హరిసింగ్ కుటుంబానికి మంజూరైన రూ.5లక్షల ఇన్సూరెన్సు చెక్కును ఆపార్టీ బాన్సువాడ నియోజకవర్గం ఇన్‌చార్జి రవీందర్‌చౌహాన్ అందజేశారు. జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం ఉన్న కార్యకర్తలకు పార్టీ తరపున ఇన్సూరెన్సు చెల్లించారన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో ముగ్గురికి ఇన్సూరెన్సు చెల్లించామన్నారు. నాయకులు ,పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



బాన్సువాడ రూరల్: మండలంలోని కొల్లూర్ గ్రామంలో ముగ్గురు బాధితులకు మంజూరైన రూ.70 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం బాన్సువాడ సొసైటీ చైర్ పర్సన్ పరిగె మంజుల జనార్ధన్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో నాయకులు దొడ్ల మహేందర్‌రెడ్డి, గంగారెడ్డి, బర్ల సాయిలు, గుండారాం సాయిలు, దుర్గారెడ్డి, హన్మాండ్లు, ప్రమోద్‌రెడ్డి , పోచిరాం, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ బిగింపు



బీబీపేట: మండలంలోని తుజాల్‌పూర్‌లో వ్యవసాయపు బోర్లకు విద్యుత్ సరఫరా చేసే ఎస్ఎస్ 20లో 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఓల్టేజి సమస్య అధికంగా ఉండడంతో రైతులు మోటార్లు కాలిపోతున్నాయి. దీంతో రైతులు తమ ఇబ్బందులను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లగా ఎస్ఈ శ్రావణ్ కుమార్‌తో మాట్లాడి 100కేవి నూతన ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేయించారు. దీంతో శనివారం ట్రాన్స్‌ఫార్మర్ బిగించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతులు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది కిషన్, శేఖర్, రైతులు చంద్రాగౌడ్, ప్రభాకర్, శంకర్, దేవరాజు, రాములు, రంజిత్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ల్యాప్‌టాప్‌లు విరాళం

బిచ్కుంద(జుక్కల్): మండలంలోని కందర్‌పల్లి పీఎస్ పాఠశాలకు ప్రోమైండ్స్ స్కిల్ క్యాటలిస్ట్ సంస్థ ఎండీ గంగాధర్ రెండు ల్యాప్‌టాప్‌లు శనివారం విరాళంగా అందించారు. ఈసందర్భంగా ఎండీ గంగాధర్ మాట్లాడుతూ త్వరలోనే పాఠశాలలో ఫ్యూచర్ స్కిల్స్ ల్యాబ్ స్థాపించనున్నామన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామీణ విద్యార్థులు ముందుకు వెళ్లాలనే సంస్థ లక్ష్యమన్నారు.

కుక్కల బెడద నివారించండి



బాన్సువాడ : పట్టణంలో కుక్కలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. శునకాలు రోడ్లపై తిరుగుతు రోడ్లపై వెళ్లే వాహనదారుల వెంట పడి దాడులు చేస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది పలుమార్లు కుక్కలను పట్టి ఇతర ప్రాంతాల్లో విడిచి పెట్టిన మళ్లీ అమాంతంగా కుక్కలు పెరగడంతో పట్టణ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి కుక్కలను తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

రక్తదాత బాలుకు రక్తవీర్ సమ్మాన్ జాతీయ పురస్కారం

కామారెడ్డి అర్బన్: రెడ్‌క్రాస్ సోసైటీ జిల్లా సమన్వయకర్త, రాష్ట్ర ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.బాలు 'రక్తవీర్ సమ్మాన్' జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. బాలు రక్తదానంలో సామాజిక సేవలను గుర్తించి ఈ పురస్కానానికి ఎంపిక చేసినట్టు అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ పంపిన ఆహ్వానంలో పేర్కొంది. ఈనెల 19న ఢిల్లీలో నిర్వహించే అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ సమావేశంలో బాలు రక్తవీర్ సమ్మాన్ పురస్కారం అందుకొనున్నారు.

ఘనంగా నవగ్రహాల ప్రతిష్ఠాపన

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండలం నర్వ గ్రామ హనుమాన్ ఆలయం వద్ద శనివారం నవ గ్రహా విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభమయ్యాయి. వేద పండితులు అంకూర్ శర్మ ఆధ్వర్యంలో మంత్రోచ్చరణాల,యజ్ఞం, హోమ కార్యక్రమాలు చేపడుతున్నారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు ఉంటాయని వేదపండితులు తెలిపారు.



పెద్దకొడప్‌గల్ తహసీల్‌లో అధికారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి



నాగారం వద్ద పెద్దవాగు ఉధ్రుతిని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో సురేందర్, అధికారులు



పోచారం ప్రాజెక్టుకు వెళ్లేదారిలో బందోబస్తు నిర్వహిస్తున్న నాగిరెడ్డిపేట పోలీసులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి
- వాగుల వంతెనలను పరిశీలించిన అధికారులు

పెద్దకొడప్‌గల్/లింగంపేట/తాడ్వాయి/గాంధారి/నస్రుల్లాబాద్/ ఎల్లారెడ్డి రూరల్/పిట్లం/నిజాంసాగర్/నాగిరెడ్డిపేట/కామారెడ్డి క్రైం: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు.శనివారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయన్ని ఆమె సందర్శించి మాట్లాడారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి సమస్యలను పరిష్కరించాలి సూచించారు.అనంతరం మండల కేంద్రంలో శిథిలాస్థకు చేరిన ఇంట్లో వృద్ధురాలు నివసిస్తుందని తెలుసుకున్న సబ్ కలెక్టర్ ఇంటిని పరిశీలించి గ్రామ పంచాయతీ సిబ్బందిని పిలిచి సురక్షితంగా ఉన్న కొడుకు ఇంటికి చేరవేసేలా చర్యలు తీసుకున్నారు. లింగంపేటలో మండంలో డీఆర్‌డీవో పీడి సురేందర్, తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో నరేష్, ఎంపీవో మలహరి, ఆర్ఐ కిరణ్, అధికారులతో కలిసి వాగులను పరిశీలించారు. వర్షాలు పెరుగుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాగుల వద్ద ఎప్పటికప్పుడు పరిశీలించడానికి కార్యదర్శులను ఏర్పాటు చేశారు. నాగారం వద్ద కాసుల కత్త వంతెన వద్ద ఇరువైపులా ట్రాక్టర్లు అడ్డంగా పెట్టి భారీ వాహనాలను దారి మళ్లిస్తున్నారు. తాడ్వాయి మండలంలోని భీమేశ్వరా, ఎర్రాపహాడ్, కరడ్‌పల్లి, కాలోజీవాడి, కన్‌కల్, చందాపూర్, సోమారం గ్రామ శివారులో గల వాగులను ఎస్ఐ మురళి, పోలీసులు పరిశీలించారు.కన్‌కల్, తాడ్వాయి, నందివాడ, కరడ్‌పల్లి, చందాపూర్, సోమారం శివారులోని వాగులు పారడంతో ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.గాంధారి మండలంలోని వంతెనలపై ప్రవహిస్తున్న గాంధారి-తిప్పారం, గాంధారి-దుర్గం రహదారిలో గుజ్జుల్ తండా వాగులను జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్, డీపీవో, మండల ప్రత్యేకాధికారి మురళి, తహసీల్దార్ రేణుకా చౌహాన్, ఎంపీడీవో రాజేశ్వర్‌తో పరిశీలించారు.అధికారులకు పలు సూచనలు చేశారు. వరద ఉధ్రుతికి ఈదుల్ల వాగుపై పెద్ద దుంగలు వచ్చి నిలిచి వరద తగ్గిన అనంతర రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గాంధారి ఎస్సై ఆంజనేయులు జేసీబీ తో వంతెనపై నిలిచిన దుంగలను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. నస్రుల్లాబాద్ మండలంలో వంతెలను తహసీల్దార్ సువర్ణ పరిశీలించారు. పిట్లం మండలం తిమ్మానగర్ గ్రామానికి వెళ్లే రహదారిపై ఉన్న లో లెవల్ వంతెన, కాకి వాగును శనివారం తహసీల్దార్ రాజు నరేందర్ గౌడ్ పరిశీలించారు.ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి గ్రామ శివారులో గల



గాంధారిలో వంతెనను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చందర్ నాయక్, డీపీవో మురళి

కల్యాణి వాగును ఎస్సై మహేష్ శనివారం పరిశీలించారు. కామారెడ్డి పెద్ద చెరువు అలుగు, పరిసర ప్రాంతాలను పట్టణ సీఐ నరహరి, రూరల్ సీఐలు పరిశీలించారు. జుక్కల్ మండలం మాదాపూర్, చండెగావ్ గ్రామాల శివారుల్లో లో లెవల్ వంతెనలపై నుంచి వరద నీటి ప్రవాహాలు నెలకొన్నాయి. రోడ్లపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో ప్రమాదాలు జరుగకుండా అధికారులు, పోలీసులు తగు చర్యలు తీసుకున్నారు

నాగిరెడ్డిపేట:మండలం పోచారంప్రాజెక్టు వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రాజెక్టు వద్దకు ఎవరినీ అనుమతించడంలేదని నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్‌గౌడ్ తెలిపారు. ప్రాజెక్టు పైనుండి వరదనీరు ఉధృతంగా దిగువకు ప్రవమిస్తున్న నేపథ్యంలో ప్రజలు ప్రాజెక్టు వద్దకు వెళ్లేప్రయత్నం చేయకుండా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.



తాడ్వాయి కాళోజీవాడి వాగువద్ద ఎస్సై మురళి



కల్యాణి వాగును పరిశీలిస్తున్న ఎస్సై మహేశ్



మాదాపూర్ వాగును పరిశీలిస్తున్న ఎంపీడీవో

వరద నీటిలో మునిగిన పంటలు



దన్నూర్ శివారులో నీట మునిగిన చెరుకు



కోడిచిర శివారులో నీట మునిగిన సోయాబీన్

మద్నూర్/పెద్దకొడప్‌గల్/(జుక్కల్): మద్నూర్, డోంగ్లీ రెండు మండలాల్లోని గ్రామాల్లో వరద నీటికి పంటలు నీట మునిగాయి. మండలంలోని చిన్న ఎక్లార గ్రామంలోచి వాగు ప్రవహించగా భారీ వరద నీటి ప్రవాహంతో వంతెనపై నుంచి వర్షపు నీరు ఉర్లోకి వచ్చాయి. గ్రామంలోని హనుమాన్ ఆలయం, వాటర్ ట్యాంక్ చుట్టూ ఉన్న ఇళ్లలో వరద నీరు చేరడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు. అలాగే మద్నూర్‌లోని లోతట్టు ప్రాంతాల్లోని కొన్ని ఇళ్లలోని వరద నీరు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పెద్దకొడప్‌గల్ మండలంలోని పలు గ్రామాల్లోని పంట పొలాలు నీట మునిగి చెరువులను తలపిస్తున్నాయి.



చిన్న ఎక్లారలోకి వచ్చిన వరద నీరు



పెద్దకొడప్‌గల్‌లో నీట మునిగిన పంట



మద్నూర్ టీచర్స్‌కాలనీలో చేరిన వరదనీరు



కోడిచిరలో వరదనీటితో నిండిపోయిన రోడ్డు



లింబూర్‌వాడికి మధ్యవాగులో నిలిచిన వరదనీరు

శ్రీఆది బసవేశ్వరాలయంలో పూజలు



బాన్సువాడ రూరల్: శ్రావణ మాసం శనివారం పురస్కరించుకుని బోర్లం ఆదిబసవేశ్వరాలయంలో గ్రామస్తులు శ్రీధర్ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని చావిడి నుంచి బాజా భజంత్రీల నడుమ నైవేద్యాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చారు.పాడిపంట బాగుండాలని మొక్కుకున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, నెర్రె నర్సింలు, మంద శ్రీనివాస్, మమ్మాయి కాశీరాం, బస్వరాజ్‌సేట్, సునుగురు సత్యం, వడ్ల వెంకటేశం , సాయిలు, సాయిరాం, దత్తు, శివరాజులు, సింగరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్షపుష్పార్చన



మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ శ్రీలక్ష్మినర్సింహస్వామి ఆలయంలో లక్షపుష్పార్చన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని లక్షపూలతో అభిషేకించారు. కామారెడ్డి, నిజామాబాద్, సిద్దిపేట, సిరిసిల్లా హైదరాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు రాజంపేట కు చెందిన రావుల నరేందర్-ఉమరాణిలు పెద్ద ఎత్తున ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, ఈవో శ్రీధర్‌రావు, అర్చకులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయంలో పూజలు

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువకులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూ జలు చేయించారు.ఈ సందర్భంగా తాడ్వాయిలోని వేంకటేశ్వర స్వామి వారి విగ్రహానికి పాలాభిషేకం, జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉట్టిని కొట్టారు.

వర్షాలకు కూలిన ఇళ్లు



బాన్సువాడలోని గూడెంగల్లీలో కూలిన ఇల్లు

రాజంపేట/బాన్సువాడ/ఎల్లారెడ్డిరూరల్/మాచారెడ్డి/ఎల్లారెడ్డి : రాజంపేట మండలం ఆరెపల్లి జీపీ పరిధిలోని ఆరెపల్లి తండాకు చెందిన లంబాడి శంకర్ ఇల్లు వర్షాల కారణంగా పాక్షికంగా కూలిపోయింది. దీంతో శంకర్ కుటుంబ సభ్యులు జీపీ కార్యదర్శికి సమాచారం ఇవ్వడంతో ఇంటిని పరిశీలించారు. గాంధారి మండలం జువ్వాడిలో చాకలి సంగవ్వకు చెందిన ఇల్లు కూలింది. సంగవ్వ తాడ్వాయి మండలం కృష్ణాజువాడిలో ఉంటుందని జీపీకార్యదర్శి చంద్రకాంత్ తెలిపారు. చెన్నాపూర్‌లో సూర లలిత, సంపంగి మల్లేష్‌కు చెందిన ఇళ్లు పాక్షికంగా కూలినట్లు తహసీల్దార్ రేణుకా చౌహాన్ తెలిపారు. మాచారెడ్డిలో వర్షానికి రావుల నరేష్‌కు చెందిన ఇళ్లు కూలింది. ఆర్ఐ రమేష్ సంఘటన స్థలాన్ని సందర్శించారు. బాన్సువాడలోని పాత బాన్సువాడలో పాత పురాతన ఇళ్లు కూలాయి. ఎల్లారెడ్డి మున్సిపాలిటి పరిధిలోని బాలాజీనగర్‌తండా రెండు కుటుంబాలకు పునరావాసం కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ మహేష్‌కుమార్ తెలిపారు. వారి ఇళ్లు శిథిలావస్థకు చేరడంతో తండాలోని ప్రభుత్వ పాఠశాలలో పునరావాసం కల్పించారు.

కాలభైరవుడి సేవలో ప్రముఖులు



జడ్జి దంపతులకు జ్ఞాపకను అందజేస్తున్న ఈవో



భైరవ హోమం నిర్వహిస్తున్న అర్చకులు

రామారెడ్డి : మండలంలోని ఇసన్నపల్లి (రామారెడ్డి) కాలభైరవుడి ఆలయంలో శనివారం బహుళ అష్టమి పురస్కరించుకొని అర్చకులు భైరవ హోమం నిర్వహించారు. మెదక్ జిల్లా జడ్జి నీలిమ, చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య, కామారెడ్డి సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ సుర సుమలత, హైదరాబాద్ సీఐడీ ఎస్పీ రాంరెడ్డి కాలభైరవుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రముఖులను ఈవో ప్రభు గుప్తా సన్మానించి, స్వామివారి జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సిబ్బంది నాగరాజు తదితరులున్నారు.

నీరు పోయే దారి లేక కూలిన ప్రహరీ



కామారెడ్డి అర్బన్: వరద నీరు పోయేదారి లేక కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం ప్రహరీగోడ మరోసారి కూలిపోయింది. శనివారం తెల్లవారుజామున భారీ వర్షం కురియడంతో కళాశాల మైదానాన్ని ఆనుకుని కర్షక్ బీఈడీ కళాశాల వెనకవైపు కాకతీయనగర్-వైద్యకళాశాల రోడ్డులో 25 ఫీట్ల మేర గోడ కూలింది. 30 ఎకరాల మైదానం కావడంతో వర్షం కురిసినపుడు ఒకేసారి వరద వచ్చింది. ఆ నీరు బయటికి వెళ్లడానికి దారిలేక ఒత్తిడితో గోడ కూలిపోయింది. గతంలో నీరువెళ్లడానికి కొంత స్థలం ఖాళీ ఉండేదని, దానికి అడ్డంగా గోడ నిర్మించడంతో సమస్య వస్తోందని మున్సిపల్ మాజీ చైర్మన్ గడ్డం ఇందుప్రియ పేర్కొ న్నారు. మేలో భారీ వానకు కొంతమేర ప్రహరీ గోడ కూలిన విషయాన్ని గుర్తు చేశారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. సో మవారం ఇంజినీరింగ్ అధికారుల సలహా మే రకు నిర్ణయం తీసుకుంటామని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు.



ప్రవహిస్తున్న లింగంపల్లి(ఖుర్దు) పాములవాగు



అలుగు పారుతున్న లింగంపేట ఊర చెరువు

అలుగెల్లిన చెరువులు, వాగులు



అలుగు పారుతున్న కామారెడ్డి పెద్ద చెరువు

- పోచారం, సింగూర్‌జలాలతో మంజీర పరవళ్లు
- వాగువంతెనలపై నుంచి ప్రవహించిన వరద నీరు

ఎల్లారెడ్డిరూరల్/నాగిరెడ్డిపేట/రామారెడ్డి/ నిజాంసాగర్/లింగంపేట/గాంధారి/ కామారెడ్డి టౌన్/బాన్సువాడ రూరల్/ : ఎల్లారెడ్డి మండలం జాన్కంపల్లి ఖుర్దు గ్రామ శివారులోని తాటివాని మత్తడి, లక్ష్మాపూర్‌లోని ఊరచెరువు, అడివిలింగాలలోని డ్యాం, హాజీపూర్‌లోని సురాయితలాబ్, కొట్టాలోని కొత్త చెరువు, తిమ్మాపూర్‌లోని ఊర చెరువులు నిండిపోవడంతో అలుగులు పారాయి. లింగంపేట మండలంలో పెద్దవాగు, లింగంపల్లి(ఖుర్దు) పాముల వాగు, బవానిపేట, పొల్కంపేట వాగులు ప్రవహిస్తున్నాయి. గాంధారి మండలం గాంధారి-తిప్పారం రహదారిలో ఈదుల్ల వాగు వంతెనపై నుంచి, గుర్జాల్-వండ్రికల్, గాంధారి దుర్గం రహదారిలో గుజ్జుల్ వాగు వంతెనలపై నుంచి వరద నీరు ప్రవహించింది. నాగిరెడ్డిపేట మండలంలోని మంజీరనది పోచారం, సింగూర్ జలాలతో పరవళ్లు తొక్కుతుంది. సింగూర్‌ప్రాజెక్టు నుండి భారీగా నీటిని దిగువకు విడుదల చేయడంతో మెదక్‌జిల్లాలోని పసుపువాగు ద్వారా మంజీరనదిలోకి చేరుతుంది. రామారెడ్డి మండలం కన్నాపూర్ మత్తడి వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో కన్నాపురం నుంచి కామారెడ్డికి వెళ్లే ఈ రోడ్డు మార్గంను శనివారం పోలీసులు మూసివేశారు.



ఈదుల్ల వాగువంతెనపై నుంచి పారుతున్న నీరు

నిజాంసాగర్ మండలంలో నల్లవాగు మత్తడి వరద నీటితో పొంగిపొర్లుతుంది. ఎగువ ప్రాంతాల నుంచి 8,500 క్యూసెక్కుల మేర వరద నీరు ఇన్‌ఫ్లో గా వస్తోంది. నిజాంసాగర్ ప్రాజెక్టును రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ సందర్శించారు. ప్రాజెక్టులో వస్తున్న ఇన్‌ఫ్లో వివరాలను అధికారులను తెలుసుకున్నారు. వర్షాలకు కామారెడ్డి పెద్ద చెరువు నిండి అలుగు పారుతుంది. చెరువులో గంగమ్మ ఆలయం మెట్ల మునిగి ఆలయంలోకి సైతం నీరు వచ్చాయి. బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామ తిమ్మసముద్రం చెరువులో భారీగా వరద నీరు వచ్చిచేరింది. శనివారం ఉదయం అలుగులు పొంగిపొర్లాయి. రాజంపేట మండల కేంద్రంలోని దేవుని చెరువు నిండి అలుగులు పారింది. బిచ్కుంద మండలం రాజుల్లా వాగు బ్రిడ్జికి వరద నీరు ఆనుకుంటు ప్రవహించింది. మండలంలోని కల్లాలి, గుండెకల్లూర్, దేవాడ వాగులు నిండుగా ప్రవహించాయి.



గుర్జాల్-వండ్రికల్ లో లెవల్ వంతెన పై నుంచి..



ప్రవహిస్తున్న గుజ్జుల్ వాగు వరద నీరు



పారుతున్న జాన్కంపల్లి ఖుర్దు తాటివాని మత్తడి



అలుగు పారుతున్న అడివిలింగాల డ్యాం



ప్రవహిస్తున్న కన్నాపూర్ మత్తడి వాగు



పొంగిపొర్లుతున్న నల్లవాగు మత్తడి



అలుగు పారుతున్న దేవుని చెరువు



నిండుగా పారుతున్న రాజుల్లా వాగు



వెంకంపల్లి వద్ద నిండుగా ప్రవహిస్తున్న మంజీర



పొంగిపొర్లుతున్న కోనాపూర్ చెరువు అలుగు

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, ఐహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

కామారెడ్డి & ఎల్లారెడ్డి

96034 62494
99122 20764

Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

బాన్సువాడ: యం. మధుసూధన్ : 9951027699
ఎల్లారెడ్డి: ఎం. శ్రీనివాస్ : 9704490298
కామారెడ్డి : కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899